# ఋతు రోదనం

'అజ్ఞాని'

మొన్న ఒక రోజున ఎందుకో 'ఋతు సంహారం' గుర్తుకొచ్చింది. చిన్నప్పుడు కాళిదాసు గారు రచించిన మహా కావ్యం గురించి 'మూడు పుటలకు మించకుండా' వ్యాసం వ్రాసి పారేసి తెలుగు మాష్టారి శెభాషు కొట్టేశాను గానీ ఇప్పుడా చలి కాలపు చందాలూ వానా కాలపుటందాలు స్వాదించడం ఎవరికి కుదుర్తాయి బాబూ అనిపించింది. పెళ్ళి జేసుకుని ఇల్లు గట్టుకుని:

హేమన్త ఋతౌ హిమ సేకరణం
గ్రీష్మేచ గ్రాస పోషణం
దిన దిన భత్యం ప్రతి ఋతు సత్యం
దిన దిన గండం ఉద్యోగ నిత్యం
భజ గోవిందం భజ మూఢ మతే
భజ గోవిందం భజ మూఢ మతే

సంప్రాప్తే సన్నిహితౌ కాలే
నహి నహి రక్షతి డుకృయింకరణే
కంట్రాక్టః సంపూర్ణే కాలే
నహి నహి రక్షతి ఋతు సంహారే
జప జావా సి ప్లస్ ప్లస్ ప్లస్ ($C^{+++}$) బుద్ధి మతే
తప శాపూ (SAP) డాట్‌నెట్ (Dot net) బుద్ధి మతే